కర్నూలు | నంద్యాల
వార్త
10 ఆగస్టు 2025 ఆదివారం పేజీలు 4

## అన్నివిధాల ఆళ్లగడ్డ నియోజకవర్గ.. అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ



**ఆళ్లగడ్డ, ఆగస్టు 9, ప్రభాతవార్త:**

ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని అన్నిగ్రామాలతో పాటు పట్టణాలలో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాల్వలు పూర్తిచేస్తామని ప్రజలు ఏవ్వరు ఇబ్బంది పడకుండా ఇచ్చిన హామిల ప్రకారం ప్రతిఒక్కటి నేరవేరుస్తున్నామని అన్నివిధాల ఆళ్లగడ్డ నియోజకవర్గం అభివృద్ధికి కృషిచేస్తానని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పేర్కొన్నారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గెలిచిన సంవత్సరం కాలంలోని పంచాయితీరాజ్, ఎన్ఆర్ఈజీఎస్ ఫండ్స్ కింద రూ.17 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించడం జరిగిందని పంచాయితీరాజ్ బిటి రోడ్డు కింద రూ.18.9 కోట్ల మంజూరు చేసి డెవలప్‌మెంట్ చేస్తున్నామన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మండలానికి 2 కోట్లు అదనంగా తీసుకొని రూ.13 కోట్లతో రోడ్డు డెవలప్‌మెంట్ చేస్తామన్నారు. ప్రతి ఒక్క తాండకు రోడ్లు వేస్తామని ఆళ్లగడ్డకు ఇంకా డెవలప్‌మెంట్ వర్కులు కావాలని అందుకు గాను రూ.39 కోట్లు, 17 బిటి వర్కులకు ఎస్టిమేషన్ వేసి సిఎం, డిప్యూటి సిఎంలతో మాట్లాడడం జరిగిందన్నారు. ఆర అండ్ బి వర్కుల కింద ఆళ్లగడ్డ తాలూకలో ఇప్పటికే రూ.84 కోట్లతో వర్కులు జరుగుతున్నాయన్నారు. ఆళ్లగడ్డను ఇంకా అభివృద్ధి చేస్తామని 15వ ఫైనాన్స్ కింద 2 కోట్లు మంజూరు అయిందని ఆళ్లగడ్డలో కొన్ని ఏరియాల్లో రోడ్ల ప్రాబులమ్ ఉన్నా వాటన్నింటిని త్వరలో పూర్తిచేస్తామన్నారు. అలాగే ఆళ్లగడ్డకు ఇండస్ట్రీలు తెపించి ఇచ్చిన మాట ప్రకారం ఆళ్లగడ్డలో నిరుద్యోగుల సమస్యను నిర్మూలిస్తామన్నారు. అలాగే రైతులకు చివరి ఆయకట్టు వరకు నీరు అందేవిధంగా కృషిచేస్తానని ఆమె తెలిపారు.

## సాయిధ బలగాల.. కవాతు..!

: శాంతియుత వాతవారణం , ప్రజలకు మేము ఉన్నామనే భరోసా..



**కర్నూలు, ఆగస్టు 09, ప్రభాతవార్త:**

జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు శనివారం కర్నూలు పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజలకు మేము ఉన్నామనే భరోసా కల్పించేందుకే వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు కేంద్ర సాయిధ బలగాలు , కర్నూలు పట్టణ పోలీసులు కలిసి కవాతు నిర్వహించారు. కర్నూలు కలెక్టరేట్ నుండి రాజ్ విహార్ , కిడ్స్ వరల్డ్ , పూల బజారు, గాంధీ చౌక్ , మించిన్ బజార్, కాంగ్రెస్ ఆఫీసు మీదుగా కొండారెడ్డి బురుజు వరకు ర్యాలీ నిర్వహించారు. స్నేహ పూర్వక వాతావరణం నెలకొల్పెందుకు, ప్రజలకు ఇబ్బందులు, సమస్యలు ఎదురైతే తక్షణ సాయం అందిస్తామని, రానున్న వినాయకచవితి , స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.ఈ ర్యాలీ లో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కమాండెంట్ విజయ్ కుమార్ వర్మ, అసిస్టెంట్ కమాండెంట్ పాపారావు కీర్తి, ఇన్ స్పెక్టర్లు బి. రాజు, భారతి, కర్నూలు పట్టణ సిఐలు నాగరాజ రావు, శేషయ్య , మన్సురుద్దీన్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.



## అదే ఉద్యోగి.. అదే సీటు..!

- దేవదాయ శాఖలో అంతర్గత బది లీలలు
- పోస్టింగ్స్ కోసం భారీగా ముడుపులు..?
- అవినీతి ఆరోపణలున్న ఉద్యోగికే బాధ్యతలా..?
- ఉరకుందలో మారిన బది(లీలలు)



**దేవాదాయ శాఖ ఉద్యోగుల బదిలీలు అక్కడ కూటమిలో కుంపట్లు పెట్టాయా? మా మాటకు విలువే లేకుండా పోయిందని కూటమి ఇంఛార్జీ రగిలిపోతున్నారా? కేవలం వైసిపి అనుకూలురకే మేళ్ళు జరిగాయన్నది నిజమేనా..? లక్షలకు లక్షలు చేతులు మారాయన్న ఆరోపణలు ఎందుకు వచ్చాయి..? అసలా బదిలీల బాగోతం ఏంటి..? ఎక్కడ జరిగింది..?**

కర్నూలు ప్రభాతవార్త ప్రతినిధి :

కర్నూలు జిల్లాలో దేవాదాయ శాఖ ఉద్యోగుల బదిలీలు.. కూటమిలో చిచ్చు రేపుతున్నాయట. తమ సిఫారసు లేఖలను అస్సలు పట్టించుకోవడం లేదంటూ... జిల్లాకు చెందిన మంత్రాలయం నియోజకవర్గ అధికార పార్టీకి చెందిన నాయకులు గుర్రుగా ఉన్నట్టు సమాచారం. ఏం... మాది అధికారి పార్టీ కాదా..? మా మాటలకు విలువే లేదా అంటూ.. చాలా ఫీలైపోతున్నారట అధికార పార్టీ నాయకులు. అలా ఎందుకు జరుగుతోంది.. చివరికి మిత్రపక్షాల ఎమ్మెల్యేల లెటర్స్ కే విలువలేకుండా పోతోంది ఎందుకని అంటే.... అంతా... మనీ మాయ అన్నది కొందరి సమాధానం. దేవాదాయ శాఖ ఉద్యోగుల బదిలీల్లో భారీగా ముడుపులు చేతులు మారాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆదాయం వచ్చే దేవాదాయాలకు డిమాండ్ ఎక్కువగా ఉండటంతో.. అక్కడ పోస్టింగ్స్ కోసం భారీగా ముడుపులు ముట్టజెపుతున్నట్టు ప్రచారం జరుగుతోంది. శ్రావణ మాసం ఉత్సవాలు జరుగుతుండటంతో ప్రాధాన్యత కలిగిన దేవాలయాల మీద ఎక్కువగా ఫోకస్ పెట్టారట ఉద్యోగులు. అక్కడికి బదిలీల కోసం లక్షల్లో ముడుపులు ముట్టజెప్పారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి జిల్లాలో.డబ్బు పెట్టినోళ్ళకి పెట్టినంత పోస్ట్ అంటూ.. చివరికి దేవాదాయ శాఖ ఉద్యోగులే మాట్లాడుకుంటున్నారట. ఈ క్రమంలోనే... అధికార పార్టీ నాయకులు తప్ప.. మిత్రపక్షాల ప్రజా ప్రతినిధులు ఇచ్చిన సిఫార్సు లేఖలకు విలువ లేకుండా పోయిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అధికార పార్టీ అనుకూలంగా ఉన్నవారికి మాత్రమే...కోరుకున్న చోట పోస్టింగ్స్ ఇచ్చారంటూ బాహాటంగానే చెప్పుకుంటున్నారట. అర్హత లేనివారికి కూడా ప్రాంతాలు, ప్రాధాన్యతలు అంటూ..పెద్ద ఆలయాల్లో పోస్టింగ్ ఇచ్చినట్టు ప్రచారం ఉంది. కొన్ని దేవాలయాల్లో అర్హత లేని వారిని ఇన్చార్జ్ హోదాలో నియమించి ఆలయాలు అప్పగించినట్టు ఈవో స్థాయి అధికారులే ఆరోపిస్తున్నారు. పైరవీలు చేసుకున్న వాళ్ళకి మంచి పోస్ట్‌లు ఇచ్చి.. లేని వాళ్ళకు అర్హతలున్నా.. ప్రాధాన్యత లేని చోట పడేశారన్న ఆవేదన వ్యక్తం అవుతోందట శాఖలో. జిల్లాకు చెందిన ఒక మహిళా ఈఓ ఈ బదిలీల్లో చక్రం తిప్పినట్టు సమాచారం. ఇక కార్యాలయాల్లో పనిచేసే అధికారులు, సిబ్బంది విషయంలో పెద్ద ఎత్తున గోల్ మాల్ జరిగిందంటున్నారు.గతంలో పనిచేస్తున్న వారిని తిరిగి సొంత గూటికి బదిలీ చేసి.. మాటలు లెక్క చెయ్యని వారిని మరో ప్రాంతానికి బది(లీలలు) చాలానే ఉన్నట్టు చెప్పుకుంటున్నారు. ఏళ్ల తరబడి వారు ఒకే కార్యాలయంలో పనిచేస్తున్నా.. కదల్చలేకపోతున్నారన్నది డిపార్ట్‌మెంట్ టాక్. ఐదేళ్లు ఒకేచోట పని చేసిన వారిని కచ్చితంగా బదిలీ చేయాలన్న నిబంధన ఉంది. కానీ బదిలీల్లో భారీగా ముడుపులు తీసుకుని నిబంధనలు పక్కన పెట్టేశారని సిబ్బందే ఆరోపిస్తున్నారు. శ్రీ ఉరకుంద ఈరన్న స్వామి దేవాలయానికి కొద్ది నెలలు మాత్రమే పనిచేసిన ఈవోను తాజాగా అనంతరం జిల్లా కు బదిలీ చేశారు. తనకు ఎలాంటి సిఫార్సులు లేకపోవడంవల్లే ఇలా జరిగిందంటూ వాపోతున్నారట ఆయన. మొత్తం మీద దేవాదాయ శాఖ బదిలీలు చిత్ర విచిత్రంగా జరిగాయని అధికారులు అందరూ అంగీకరిస్తున్నారటే ముడుపులు ఏ స్థాయిలో చేతులు మారాయో అర్థం చేసుకోవచ్చంటున్నారు డిపార్ట్‌మెంట్‌లోని కొందరు ఉద్యోగులు. శ్రీ ఉరకుంద ఈరన్న స్వామి దేవాలయం అధికారి మాత్రం ఏ రాజకీయ నాయకుల మాటలు (లెక్క) చేయకపోవడమే బదిలీకి ప్రధాన కారణం అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అధికారి బదిలీ నిలిపివేయాలని కొంతమంది హిందూ చెతన్య వేదిక సంఘాల నాయకులు ధర్నాలు నిర్వహించారు.

## వెల్దుర్తిలో చిన్నారికి డెంగీ లక్షణాలతో జ్వరం..

- డెంగీ లక్షణాలతో 9వ వార్డుకు చెందిన 7వ తరగతి విద్యార్థినీ సమ్రిన్...
- మెరుగైన వైద్యసేవలకై 108 అంబులెన్స్‌లో కర్నూలుకు తరలింపు..

**వెల్దుర్తి, ఆగస్టు9, ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన వెల్దుర్తిలోని 9వ వార్డుకు చెందిన మహమ్మద్‌రఫీ, ఖాసీమల 4వ కుమార్తె జిల్లాపరిషత్ బాలికల ఉన్నతపాఠశాలలో 7వ తరగతి చదివే విద్యార్థినీ చిన్నారి సమ్రిన్‌కు డెంగీ లక్షణాలతో జ్వరం వచ్చిందని సమాచారం.ఆ చిన్నారి జ్వరంతో అల్లాడుతుండగా తల్లితండ్రులు ఈనెల5న స్థానిక సిహెచ్‌సి(కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం)లో చేర్చారు.వైద్యులు వైద్యసేవలు అందిస్తున్ననూ జ్వరం తగ్గడం,మరల రావడం జరుగుతుందని తల్లితండ్రులు తెలిపారు.అయితే రక్తకణాలు పెరగకపోవడంతో సిహెచ్‌సి వైద్యులు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని రెఫర్ చేశారు.దీంతో 108 అంబులెన్స్‌లో ఆ చిన్నారిని కర్నూలుకు తరలించారు.అక్కడి వైద్యులు వైద్యపరీక్షలు నిర్వహించి రిపోర్టులు సోమవారం వస్తా యని తెలిపినట్లు కుటుంబసభ్యులు తెలిపారు.అదేవిధంగా పట్టణానికి చెందిన 14వ వార్డుకు చెందిన క్రిష్ణ అనే వ్యక్తి ఈనెల7న చూపించుకొని జ్వరం తగ్గక పోవడంతో మరల సిహెచ్‌సిలో ఈనెల8న శుక్రవారం చేరగా వైద్యుల సూచనల మేరకు రక్తపరీక్షలు చేయగా టైఫాయిడ్ జ్వరం అని నిర్ధారణ అయ్యింది.ఇక 1వ వార్డుకు చెందిన ఆటో డ్రైవర్ యాసిన్ వాంతులు,జ్వరంతో వెల్దుర్తి సిహెచ్‌సి వైద్యశాలలో శనివారం చేరి చికిత్స పొందుతున్నారు.పట్టణంలోని పలు వార్డుల ప్రజలు స్థానిక ఆర్ఎంపి వైద్యుల వద్ద జ్వరాలతో వైద్యసేవలు పొందుతున్నారు.



## అట్టహాసంగా.. శ్రీమఠంలో శాఖోత్సవం..!

- కూరగాయలకు విశేష పూజలు నిర్వహించిన పీఠాధిపతి
- బృందావనానికి టీటీడీ పట్టు వస్త్రాలు సమర్పణ
- రాఘవేంద్రస్వామికి మహా పంచామృతాభిషేకం
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**మంత్రాలయం, ఆగస్టు09, ప్రభాతవార్త;**







ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘ వేంద్రస్వామి మఠంలో 354వ సప్త రాత్రోత్సవాలు అట్ట హాసంగా కొనసాగు తున్నాయి. ఉత్సవాల రెండోరోజు శనివారం శాఖోత్సవం నిర్వహించారు. ఇందు లో భాగంగా పీఠాధిపతి శ్రీ సుబు దేంద్రతీర్థులు కూర గాయలు, ఆకుకూరలకు విశేష పూజలు నిర్వహించారు. అంతకు ముందు శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనానికి విశేష పంచామృతాభిషేకం, మహా మంగళహారతి తదితర పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా టీటీడీ అధికారులు పట్టు వస్త్రాలు సమర్పించారు. టీటీడీ ఏఈఓ రామకృష్ణ పట్టు వస్త్రాలు మోసుకొని వచ్చారు. వీరికి పీఠాధిపతి ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం పట్టు వస్త్రాలకు ప్రత్యేక పూజలు నిర్వ హించి బృందావనానికి అలంకరణ చేశారు. సాయంత్రం శ్రీమఠం ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఏఓ మాధవశెట్టి, మేనేజర్‌లు శ్రీనివాసరావు, సురేష్‌కో ణాపూర్, జోనల్ మేనేజర్ వీపీ నరసింహామూర్తి, పీఆర్వో వ్యాసరాజాచారి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## ఆదివాసీలకు ప్రభుత్వ పథకాలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి

**గిరిజన విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాలిజిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు, ఆగస్టు 09, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ఆదివాసీలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి తీర్మానం ప్రకారం ప్రతి సంవత్సరం ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ రోజున గిరిజనులు అందరూ వారి సంస్కృతిని, వారికి ఉన్న హక్కులపై అవగాహన కల్పించుకోవడంతో పాటు, వారి సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.. గిరిజన సంక్షేమ శాఖ కు రెండున్నర సంవత్సరాల పాటు డైరెక్టర్ గా పని చేయడం జరిగిందని, పంచాయతీ రాజ్ కమిషనర్ గా కూడ ఒకటిన్నర సంవత్సరం పాటు పని చేయడం జరిగిందన్నారు.. తాను పంచాయతీ రాజ్ శాఖకు డైరెక్టర్ గా ఉన్న సమయంలో తాండాలను పంచాయతీలుగా చేయాలనే అభ్యర్థనలు మొదటిగా అనంతపురం, కర్నూలు జిల్లాల నుండి వచ్చాయన్నారు.. సంబంధిత అంశాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లి సీఎం ఆదేశాల ప్రకారం ఒకటే రోజు 508 తాండాలను పంచాయతీ లుగా చేయడం జరిగిందన్నారు.. దీని ద్వారా తాండాలలో స్వయం పాలన చేసుకోవడం జరుగుతోంద న్నారు.. గిరిజన విద్యార్థులందరూ బాగా చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు...చదువు మాత్రమే జీవితంలో మనం ఏ స్థానంలో ఉండాలి అనేది నిర్ణయిస్తుందని కలెక్టర్ తెలిపారు.. సాంఘిక సంక్షేమ వసతి గృహాలను రూ. 8 కోట్ల రూపాయలతో మరమ్మతులు చేయించడం జరిగిందన్నారు..





• వివరాలు 2లో

## తపాల శాఖలో.. సాంకేతిక లోపాలు..!

**దేశంలోనే అతి పురాతనమైన.. పోస్టల్ శాఖలో సాంకేతిక లోపాలు తలెత్తుతున్నాయి.. దీంతో ఇటీవల కేంద్ర ప్రభుత్వం తపాల శాఖలో అమలు చేసినకొత్త సాఫ్ట్‌వేర్ 2.0తో ఇక్కట్లు మొదలయ్యాయి.. తపాల శాఖకు వస్తున్న వారికి సేవలు ఆలస్యమవుతున్నాయి.. ముఖ్యంగా దేశవ్యాప్తంగా ప్రజలకుఅత్యంత సులభంగా సేవలను అందించే తపాల శాఖలో కొత్త సాఫ్ట్‌వేర్ 2.0ను అప్‌లోడ్ చేసింది..ఈ కొత్త సాఫ్ట్‌వేర్‌తో కొన్ని సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి..**

**ప్రజలు ఎల్లవేళల అందుబాటులో ఉండే తపాల శాఖలో చిన్న మొత్తాల పొదుపు, నెలవారి ఆదాయం పథకం గానీ, టైం డిపాజిట్లు ఇలాంటి పొదుపు పథకాలు, రిజిస్టర్ పోస్టు, స్పీడ్ పోస్టు బట్వాడా, మని యార్డర్, ముఖ్యంగా పోస్టల్ బ్యాంకు వంటి వాటితో దేశ ప్రజలకు సేవలను ఈ తపాలశాఖ అందిస్తోంది.. ఇంతటి ఘన చరిత్ర గల పోస్టల్‌శాఖ కొత్త సాంకేతికతో మరింత ముందుకు కొనసాగాలని అని కొత్త సాఫ్ట్‌వేర్‌ను ఏర్పాటు చేస్తే అది కాస్త ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది..**

- పోస్టల్ సాఫ్ట్‌వేర్ 2.0తో కొత్త ఇక్కట్లు..
- ఆలస్యంలో సత్వర సేవలు..
- రిజిస్టర్ పోస్టుకు మంగళం..






**కోసిగి, ఆగస్టు 9, ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అనన్ని పోస్టాఫీసులలో జూలై 19 నుండి 21 వరకు కొత్త సాఫ్ట్‌వేర్2.0ను పోస్టల్ శాఖ అప్‌లోడ్ చేసింది.. ఈయితే ఈ కొత్త ఆప్షన్‌తో కొన్ని సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి.. ఉన్నతాధికారులు వాటినిపరిష్కారించలేక పోవడంతో పోస్టల్ సేవలు సత్వరంగా అందక ప్రజలు ఇబ్బందులు పడుతునా న్నరు..పాత సాఫ్ట్‌వేర్‌లో ఏ రోజు కార్యకలాపాలుఆరోజే పూర్తి అయ్యేవి..కొత్త సాఫ్ట్‌వేర్‌లో కూడా డే ఎండ్ ప్రాసెస్ ఆ రోజు రాత్రి 12 గంటల లోపు పూర్తి కావాలి..కానీ కొని న్న సబ్ పోస్టాఫీసుల్లో ముందు రోజు నాటి ఎండ్ ప్రాసెస్ మరుసటి రోజు ఉదయం తరువాత జరుతోంది.. మరి కొన్ని సబ్ పోస్టాఫీజుల్లో మరుసటి రోజు 12 గంటలుదాటినా ప్రాసెస్ జరగడం లేదు.. దాంతో కొని న్న పోస్టాఫీసుల్లో ఏ విధమైన సేవలు అందించలేని పరిస్థితి ఏర్పాడ్డాయి.. ఒక్కొక్క పని కోసం గంటలసేపు వేచి ఉండాల్సి ఉంది.. కొత్త సాఫ్ట్‌వేర్‌తో రిజిస్టర్ పోస్ట్, స్పీడ్ పోస్ట్ పంపే వారి ఫోన్ నెంబర్‌తో పాటు, ఎవరికైతే రిజిస్టర్డ్ పోస్టు, స్పీడ్‌పోస్టు పంపుతున్నామో వారి ఫోన్ నెంబరు సైతం వేయాల్సి ఉంటుంది.. ఈ విధానం అమలు వల్ల సమస్యలు ఉత్పన్నం అవున న్నట్లు సంబందింత తపాల శాఖ అధికారులే తెలుపుతున్నారు..ఇకపోతే బంధువులకు పంపే వాటికైతే వారి ఫోన్ నెంబరు తెలుసు కాబట్టి వేస్తారు..

• వివరాలు 2లో

## బెంగళూరు ఆర్మీ క్యాంటీన్ మందు కర్నూల్లో..!

**కర్నూల్ హాస్పిటల్ ఆగస్టు 9 ప్రభాతవార్త :**

ఈరోజు జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎం. సుధీర్ బాబు ఆదేశాల మేరకు ఈరోజు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ నేరముల నిమిత్తం కర్నూలు పరిసర ప్రాంతాలలో దాడులు చేస్తూ ఉండగా రాబడిన సమాచారం మేరకు తిరుమలగిరి టౌన్ షిప్ వద్ద నగేష్ రావు మాజీ ఆర్మీ అధికారి ఇంటిలో డిఫెన్స్ లిక్కర్ ఉందన్న సమాచారం మేరకు అతని ఇంటిని తనిఖీ చేయగా సుమారు 53 బాటిళ్లు ఉండినవి వాటిని పరిశీలించగా ఆర్ముడు పేరా మిలిటరీ ఫోర్సెస్ ఆర్మీ పర్సనల్ కు మాత్రమే అమ్మబడును అని ఉంది. కావున వీటిని ఎక్కడి నుంచి తీసుకొని వస్తున్నారు అని అడగగా బెంగళూరులోని ఆర్మీ క్యాంటీన్ నందు తీసుకొని ఇక్కడ అధిక రేటుకు అమ్మడం కొరకు తెచ్చినట్లుగా పేర్కొన్నాడు. కావున వాటిని పరిశీలించి చూడ గ డ్యూబ్ విస్కీ 18 బ్లాక్ డాగ్ గోల్డ్ 12 బ్లాక్ డాగ్ బ్లాక్ 12 రాక్ఫోర్డ్ 11 మొత్తం 53 బాటిళ్లు ఉండినవి. వాటిని సీజ్ చేసి స్వాధీనం చేసుకొని సదరు వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్కు పంపడమైనది. ఈ దాడులలో ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చంద్రహాస్, ఎస్సై రెహానా బేగం సిబ్బంది రామలింగ, చంద్రపాల్, మధు కిషోర్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఈ ఎస్ టి ఎఫ్ రాజేంద్రప్రసాద్ ఎస్ఐ ఇంద్ర కిరణ్ తేజ సిబ్బంది రాణి,బషీర్,లాలప్ప తదితరులు ఉమ్మడిగా దాడులు చేసి పట్టుకోవడం జరిగినది.



# ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబు ఘనుడు

**– వగరూరు తిమ్మాపురంలో చంద్రబాబు షూరిటీ మోసం గ్యారంటీ – వైసీపీ మండల కన్వీనర్ భీమిరెడ్డి, వైసీపీ మండల ఇన్‌చార్జి విశ్వనాథరెడ్డి**



**మంత్రాలయం, ఆగస్టు09, ప్రభాతవార్త ;** ప్రజలను మోసం చేయడంలో సీఎం చంద్రబాబునాయుడు మహా ఘనుడని వైసీపీ మండల కన్వీనర్ భీమిరెడ్డి, వైసీపీ మండల ఇన్‌చార్జి విశ్వనాథరెడ్డిలు పేర్కొన్నారు. శనివారం మంత్రాలయం మండలంలోని తిమ్మాపురం, వగరూరు గ్రామాల్లో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అనే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందాయా లేదానని అడిగారు. చాలామంది మహిళలు, వృద్ధులు అందలేదని తెలిపారు. పథకాలు చంద్రబాబు చేసిన మోసాల గురించి వివరించారు. అలాగే క్యూ ఆర్ కోడ్ ద్వారా స్కానింగ్ చేసి టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు, చేసిన మోసం గురించి వివరించారు. ఈ సందర్భంగా తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్, పెన్షన్లు వంటివి అందలేదని ప్రజలు తెలిపారు. చాలామంది సంక్షేమ పథకాలు అందడం లేదని వాపోయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చకుండా టీడీపీ ప్రభుత్వం ప్రజలను మోసగిస్తోందన్నారు. రైతులకు యూరియా సక్రమంగా పంపిణీ చేయడం లేదన్నారు. కొత్త పెన్షన్లు మంజూరు చేయడం లేదన్నారు. పాత పెన్షన్‌లోనే కోత విధించడం జరిగిందన్నారు. చంద్రబాబు ఎన్నికల సమయంలో అబద్ధాల మాటలు చెప్పి గద్దెనెక్కాడన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో అన్నివర్గాల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని గుర్తు చేశారు. రాబోయే కాలంలో కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. ముందుగా వగరూరు గ్రామ నాయకులు వైసీపీ మండల నాయకులకు ఘన స్వాగతం పలికారు. వైసీపీ నాయకులు వీరభద్రారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కాంతారెడ్డి, సర్పంచ్ లింగారెడ్డి, తిమ్మాపురం సర్పంచ్ వీరారెడ్డి, ఎంపీటీసీ చిన్నాన్న, కొలె మాబాషా, నాగిరెడ్డి, భీరప్ప, వీరనాగుడు, సయ్యద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళ ఆత్మహత్య

**క్రిష్ణగిరి, ఆగస్టు9, ప్రభాతవార్త :**



మండల పరిదిలోని ఆలంకొండ గ్రామానికి ఊడల లక్ష్మి(28) అనే మహిళ కడుపునొప్పి తాళలేక పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకొని మరణించింది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల మేరకు కోయిలకొండ గ్రామానికి చెందిన కోడి అంజినయ్య కుమార్తె లక్ష్మిని10 సంవతసరాల క్రితం ఆలంకొండ గ్రామానికి చెందిన క్రితం ఊడల మద్దయ ్యకు ఇచ్చి వివాహం చేశారు. గత కొద్ది రోజుల నుంచి ఈమె తీవ్రమైన కడుపునొప్పితో బాదపడుచు ఉండేదన్నారు. గురువారం రోజు కడుపునొప్పి తీవ్రంగా రావడంతో జీవితంపై విరక్తి చెంది పత్తిచేనుకు తెచ్చిన పురుగుల మందు త్రాగి ఆత్మహత్యకు పాల్పడినది. కుటుంబసభ్యులు గమనించి డోన్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స నిమిత్తం మెరుగైన వైద్యం కోసం కర్నూలు జనరల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ కోలుకోలేక శుక్రవారం రాత్రి మరణించి నది. మృతురాలుకు ముగ్గురు సంతానం మృతురాలు తండ్రి కోడి అంజినయ్య ఇచ్చిన పి ర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు యస్.ఐ క్రిష్ణమూర్తి తెలిపారు.

# ఆదివాసీలకు ప్రభుత్వ పథకాలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి

**(మొదటి పేజీ తరువాయి ) :** పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాం కుమార్ మాట్లాడుతూ... 500 ఎస్టి జనాభా గల తండాలను గ్రామ పంచాయతీలుగా డిక్లేర్ చేయడం జరిగిందని, దానితో పంచాయతీ నిధులు, స్వయం పరిపాలన అందుబాటులోకి వచ్చిందని తెలియజేశారు. ఫ్లోరైడ్ సమస్యలు ఉన్న గ్రామాలలో ఆర్ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేసి సమస్యను తీరుస్తామని తెలియజేశారన్నారు. విద్యార్థులు ప్రస్తుతం మంచి స్థానంలో ఉన్న ఉద్యోగస్తులను, నాయకులను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. పల్లె క్రాంతి పథకంలో ఎస్టిలకు 100 సబ్సిడీతో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసే అవకాశం ఉన్నందున, ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాల న్నారు.. తొలుత భారతరత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ గారు, గిరిజన పెద్దల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు..అనంతరం గిరిజన సంక్షేమ పాఠశాలల్లోని 10వ తరగతిలో ప్రథమ స్థానాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు కలెక్టర్, పత్తికొండ శాసనసభ్యులు పురస్కారాలు అందజేశారు. అదే విధంగా జిల్లాలో గిరిజన అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న గిరిజన సంఘాల నాయకులకు కలెక్టర్, పత్తికొండ శాసనసభ్యులు శాలువతో సన్మానించారు. అంతకు ముందు లంబాడాహక్కుల పోరాట సమితి కైలాస నాయక్, ఎరుకల పోరాట సమితి స్టూడెంట్స్ అధ్యక్షుడు చంద్రప్ప, నాయకులు యోగేష్ నాయక్, రామచంద్రనాయక్, ట్రైబల్ వెల్ఫేర్ ఫెడరేషన్ నాయకుడు సూర్య, డివిఎంసి మెంబర్ మాలతి లు ప్రసంగించి, వారి సమస్యలను కలెక్టర్, ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ అధికారి కొండయ్య, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి రాధిక, జిల్లా స్థాయి అధికారులు, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, గిరిజన సంఘాల నేతలు, ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

# తపాల శాఖలో.. సాంకేతిక లోపాలు..!


**(మొదటి పేజీ తరువాయి ) :** అదే తమసమస్యలు పరిష్కారం నిమిత్తం ప్రజలు ఎవరైనా అధికారులకు, లేదా ఇతర జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులకు పంపుకునే అర్జీలు పంపేవారు రిజిస్టర్డ్ పోస్ట్, లేదా స్పీడ్ పోస్ట్ పంపేటప్పుడు అధికారుల ఫోన్ నెంబర్లను విధిగా వేయాల్సి ఉండటంతో వారి ఫోన్ నెంబర్లు ఏ విధంగాతెలుస్తాయని ప్రజలు అడుగుతున్నారు.. సమాచార హక్కు చట్టం కింద సమాచారం కోసం పంపే కవర్లు మీద పంపే వారి ఫోన్ నెంబరు ఉంటే ఆ ప్రజా సమాచార అధికారి ఈ సమాచారం మీకు ఎందుకు లాంటి ప్రశ్నలు వేయడానికి అవకాశం ఉంటుంది.. అధికాక రిజిస్టర్డ్ పోస్టు, స్పీడ్ పోస్టులు చేయడానికి ఎక్కువ సమయం తీసుకుంటుంది..రిజిస్టర్డ్ పోస్ట్, స్పీడ్ పోస్టల రశీదు సైతం పోస్టల్ సింబల్ లేకుండా వస్తుంది.. ఇంకో ముఖ్య విషయం సెప్టెంబరు నుండి రిజిస్టర్డ్ పోస్టు అనేది ఉండదని తెలుస్తోంది.. రిజిస్టర్డ్ పోస్టు కనీస చార్జీ రూ.20లు జీఎస్‌టీ రూ.6లతో కలిపి రూ.26 అవుతోంది.. అదే స్పీడ్ పోస్ట్ అయితే రూ.41లు ఖర్చు అవుతుంది.. ఉద్దేశ్య పూర్వకంగా పోస్టల్ శాఖ తక్కువ ఖర్చుతో సాగే రిజిస్టర్డ్ పోస్టు వ్యవస్థ తొలగించి ఎక్కువ ఖర్చుతో కూడిన స్పీడ్ పోస్ట్ వ్యవస్థకు నాంది పలుకుతోంది.. అసలే అనేక రకాల పను ్నలు భారంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు మరింత భారంగా పోస్టల్ శాఖ తయారవుతుంది చెప్పవచ్చు.. ప్రజలకు సత్వరంగా పోస్టల్ శాఖ తమ సేవలు అందిచాలని ప్రజలు కోరుతున్నారు..

# ఆరోగ్యానికి మించిన సంపద లేదు..

**– ఉచిత గుండె, కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన**

**– జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎస్.హరిప్రసాద్‌యాదవ్, గ్రామ సర్పంచ్ భాస్కర్**

**దేవనకొండ, ఆగస్టు 09, ప్రభాతవార్త ;**



ఆరోగ్యానికి మించిన సంపద లేదని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎస్.హరిప్రసాద్‌యాదవ్, గ్రామ సర్పంచ్ భాస్కర్, ఆలయ ధర్మకర్త ఇందుకూరు నారాయణస్వామి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని వెలమకూరు గ్రామంలోని వెలమకూరు వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ, గ్రామపెద్దల ఆధ్వర్యంలో జనవిజ్ఞాన వేదిక స్వచ్ఛంద సంస్థ సహకారంతో కర్నూలు పెంచికలపాడు విశ్వభారతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత గుండె, కిడ్నీ, ఈఎన్‌టీ, కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్యశిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. వైద్యులు, కార్డియాలజిస్ట్ పీటర్ ప్రవీణ్‌కుమార్, ఈఎన్‌టీ వైద్యులు రాఘవేంద్రరెడ్డి, సిబ్బంది బండ్లయ్య, వీరేష్, శివకుమార్, తరుణ్, రాఘవేంద్ర, సింధు, రజాక్, పవన్‌కుమార్, పల్లవి, జోష్ణ, సలోమి తదితరులు పాల్గొని వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. శిబిరానికి వచ్చిన రోగులకు వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. పేదరికం, విద్య, సామాజిక చైతన్యంతో పాటు మనం నివసించే ప్రదేశం భౌతిక వాతావరణం వంటి పలు అంశాలు ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయన్నారు. ప్రతిఒక్కరూ ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య నిపుణులు 400 మంది రోగులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు చెప్పారు.

# ఉరుకుంద ఈవో అక్రమ బదిలీని రద్దు చేయాలి

**– ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షులు గుడికంబాలి ఆనంద్**

**కౌతాళం రూరల్, ఆగస్టు09, ప్రభాతవార్త ;**



కౌతాళం మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఉరుకుంద ఈరన్న స్వామి వారి దేవాలయ ఈవోగా పనిచేస్తున్న విజయరామరాజును అనతికాలంలో తొలగించడం దారుణమని ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షులు గుడికంబాలి ఆనంద్ అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థాన ఈవోగా విధులు చేపట్టిన విజయరామరాజు ఆలయ అభివృద్ధికి కృసి చేశాడన్నారు. ఆయన నీతి, నిజాయతీగా పనిచేశాడన్నారు. కొంతమంది పూజారులు, కాంట్రాక్టర్లుకు, వ్యాపారస్థులకు, రాజకీయ నాయకులకు ఆయన చేస్తున్న పనులు గిట్టకపోవడంతో రాజకీయ ఒత్తిళ్లకు గురి చేసి బలవంతంగా ఈవోను బదిలీ చేయించారని ఆరోపించారు. ఈఓ చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈఓ బదిలీని ఆపాలని డిమాండ్ చేశారు.

# వివక్ష లేని సమాజ స్థాపనే ఎమ్మార్పీఎస్ లక్ష్యం

**– ఎంఈఎఫ్ నాయకులు భాస్కర్**

**కౌతాళంరూరల్, ఆగస్టు09, ప్రభాతవార్త ;**



సమాజంలో దళితులపై వివక్ష లేని సమాజ స్థాపనే మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి లక్ష్యమని మాదిగ ఎంప్లాయి ఫెడరేషన్ నాయకులు ఆరేకంటి భాస్కర్, మంత్రాలయం నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి బండారి హనుమంతు అన్నారు. కౌతాళంలో మండలంలోని బదినేహాల్, ఎరిగేరి, బాపురం, లింగాలదిన్ని గ్రామాల్లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేశారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సల్మాన్‌రాజు ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు గుడికంబాలి ఆనంద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఎఫ్ నాయకులు భాస్కర్, నియోజకవర్గ ఇన్‌చార్జి బండారి హనుమంతు మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 30 సంవత్సరాలు అనేక పోరాటాలు చేసి ఏబీసీడీ వర్గీకరణ సాధించిందని, బడుగు, బలహీనవర్గాల కోసం డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ ఆశయ సాధన కోసం పని చేస్తుందన్నారు. అనంతరం మాదిగ జన్మదిన సందర్భంగా కేకు కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశరు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రాజు, ఎంఎస్‌పీ మండలాధ్యక్షులు శంకర్, బదినేహాల్ చిన్న, వీరేష్, రమేష్, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు ఎరిగేరి వీరేష్, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ విజయ్‌కుమార్, ఆనంద్, శివ, లింగాలదిన్నె నాగరాజు, సంపత్, బాపురం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 1500 మంది భక్తాదులకు అన్నదానం ఏర్పాటు చేసిన టీడీపీ నాయకుడు మల్లెపల్లి రంగడు

**– కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్టులో వెలిసిన కౌలుట్ల చెన్నకేశవస్వామికి ప్రత్యేక పూజలు**

**– పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్న భక్తులు**

**దేవనకొండ, ఆగస్టు09, ప్రభాతవార్త ;**



మండలంలోని ప్రసిద్ధిగాంచిన కప్పట్రాళ్ల రిజర్వు ఫారెస్టులో వెలిసిన శ్రీ కౌలుట్ల చెన్నకేశవస్వామి ఆలయంలో మూడో శ్రావణ శనివారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పి.కోటకొండ గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు మల్లెపల్లి రంగడు దాదాపు 1500 మందికి ఉచితంగా అన్నదానం చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదానంలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాత, టీడీపీ నాయకులు మల్లెపల్లి రంగడు మాట్లాడుతూ కౌలుట్ల చెన్నకేశవస్వామిని తమ ఇంటి ఇలవేల్పుగా కొలుస్తామన్నారు. స్వామివారి ఆలయంలో అన్నదానం ఏర్పాటు చేయాలని మొక్కుకోవడం జరిగిందని, ఇందులో భాగంగానే ఏర్పాటు చేసినట్లు చెప్పారు. భక్తులు విరివిగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. మున్ముందు కూడా స్వామివారి ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

# నామమాత్రంగా సర్వసభ్య సమావేశం

**కొత్తపల్లె, ఆగష్టు 9, ప్రభాతవార్త ః**



ప్రతి మూడు నెలలకోకసారి జరిగే సర్వసభ్య సమావేశం నామమాత్రంగా ముగిసింది. శనివారం కొత్తపల్లె ఎంపీడిఓ కార్యాలయంలో ఇంచార్జీ ఎంపీడిఓ అల్లం బాషా ఆధ్వర్యంలో మండల అధ్యక్షురాలు కిచ్చన్నగారి కుసుమలత అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ఎంపిటిసిలు, సర్పంచ్‌లు హాజరయి ఎటువంటి సమస్యలు ప్రస్తావించలేదు. కేవలం గువ్వలకుంట్ల ఎంపిటిసి సభ్యురాలు స్రవంతి మా గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని గువ్వలకుంట్ల నుండి పాలెంచెరువు గూడెంకు రహదారి నిర్మాణం చేపట్టాలని ఎంపిటిసి స్రవంతి సమస్యలను సభ దృష్టికి తెచ్చారు. అధికారులు తమ ప్రగతి నివేదికను చదవి మమ అనిపించేశారు. ఈసమావేశానికి కొన్ని శాఖల అధికారులు సైతం గైర్హాజరయ్యారు. అధికారులు, పాలకులు సమన్వయంతో గ్రామాల సమస్యలు పరిష్కరించుకోవాలని ఎంపీపీ సమావేశంలో తెలిపారు. అదేవిధంగా ఎదురుపాడు గ్రామంలోని ఎంపీయూపిస్కూల్‌కు విద్యార్థులు వెళ్లెందుకు దారిలేదన సుమారు వందమంది విద్యార్థులు పాఠశాలకు వెళ్లెందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పాఠశాలకు రహదారి సమస్యలు పరిష్కరించాలని ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు సమావేశంలో అధికారులకు వినతిపత్రం అందించారు. ఈసమావేశంలో డిప్యూటి తహశీల్దార్ ఆరుణ, డిప్యూటి ఎంపీడిఓ సుబ్బారావు, ఎంఈఓ నాగరాజు, ఏపీఎం పుల్లయ్య, ఏపీవో విమలమ్మ, వైద్యాధికారులు మహమ్మద్ బేగ్, జబ్బ్బర్ జుబేద, ఎంపిటిసిలు శివన్న, ముబినా బేగం, రమీజా బి, కో అప్షన్ మెంబర్ మహ్మద్ గౌస్, సర్పంచ్ చందమాల శోభలత, బాల ఎల్లయ్య, విజయ్‌కుమార్, మారెన్న తదితరులు పాల్గొన్నారు.

# నల్లచెలిమలలో కొనసాగుతున్న పంటల దేవుని ఉత్సవం

**– నేడు పంటల దేవుని భవిష్యవాణి**

**దేవనకొండ, ఆగస్టు09, ప్రభాతవార్త;**



మండలంలోని నల్లచెలిమల గ్రామంలో కొలువుదీరిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉత్సవ వేడుకలు శ్రావణమాస శనివారం సందర్భంగా ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి స్వామివారికి ఆలయంలో జలాభిషేకం, కుంకుమార్చన, పంచామృతాభిషేకం తదితర విశేష పూజలు నిర్వహిచంఆరు. స్వామివారిని దర్శించుకునేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్వామివారి ఆలయంలో పూజలు చేసిన మూడు పూల దండలను పల్లకిలో దగ్గరలోని కొండ వద్దకు తీసుకెళ్లారు. అక్కడ కొండ చరియల మధ్య పారుతున్న కొలనులో మూడు పూల దండలను ఆలయ అర్చకులు వదిలారు. ఆదివారం ఉదయం ఆ పూల దండలు కొండ చరియల మధ్య నుంచి కిందకు రానున్నాయి. ఆ పూలదండలు ప్రకాశవంతంగా ఉంటే పంటలు బాగా పండుతాయని, పూల దండలు నలిగితే పంటలు అంతంత మాత్రంగానే పండుతాయని భక్తుల నమ్మకం. ఆదివారం రోజున పంటల భవిష్యవాణి తెలియనుంది.

# ప్రభుత్వ వైద్యశాల సూపరిడెంట్ వైద్యాధికారి రాయుడు

**ఆత్మకూరు, ఆగష్టు09, ప్రభాతవార్త :**



గర్భిణీ స్త్రీలకు ఉచిత, సమగ్రమైన ప్రసూతి సంరక్షణ అందించడం లక్ష్యంగా పెట్టుకున్నామని ప్రభుత్వ వైద్యశాల సూపరిడెంట్ వైద్యాధికారి రాయుడు అన్నారు. శనివారం పట్టణంలోని కమ్యూనిటి హెల్త్ సెంటర్ నందు ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ ప్రోగ్రామ్ గర్భిణీ స్త్రీలకు ఉచిత వైద్యసేవలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉచిత మంచినీటి సౌకర్యం, మూత్ర, రక్త పరీక్షలు, స్కానింగ్, ప్రోటీన్ పొడర్లు, మందుల అందజేస్తున్నట్లు తెలిపారు. గర్భిణీ స్త్రీ పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని, యోగ, మానశిక ఆనందానికి కలిగించే కార్యక్రమాలో కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉండాలన్నారు. చిన్న పిల్లల ఎదుగుదల కోసం అవసరమైన ప్రోటీన్ కార్బోహైడ్రేట్ విటమిన్ మినరల్స్‌తో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని తెలియజేశారు. వైద్యులు లక్ష్మిప్రసన్న, సౌఖత్, నర్సింగ్ ఆఫీసర్ రహాన, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్‌వైజర్ కల్లూరు పెద్ద మస్తానయ్య, గర్భిణీ స్త్రీలు, ఆశా కార్యకర్తలు, పాల్గోన్నారు.

# వరదరాజస్వామి ప్రాజెక్టు నుంచి చెరువులకు సాగునీరు విడుదల

**: శ్రీశైలం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాలతో**

**: జలహారతి ఇచ్చి విడుదల చేసిన ఛైర్మన్ పోచా మల్లికార్జునరెడ్డి**

**ఆత్మకూరు, ఆగష్టు09, ప్రభాతవార్త :**



పంట పొలాలకు సాగునీరు అందించి పంటలను పుష్కలంగా పండించే విదంగా రైతుల పక్షాన ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం ఉంటుందని వరదరాజస్వామి ప్రాజెక్టు ఛైర్మన్ పోచ మల్లికార్జునరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని వరదరాజస్వామి ప్రాజెక్టు దగ్గర జలహారతి ఇచ్చి ఒక గేట్ ద్వారా నీటిని విడుదల చేయడేం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాలతో వరదరాజస్వామి ప్రాజెక్టు నుంచి చెరువులకు సాగునీరు విడుదల చేయడం జరిగిందన్నారు. ఖరీఫ్ సిజన్‌లో సాగు చేసుకుంటున్న రైతన్నల పంట పొలాలకు సాగునీరుకు ఇబ్బంది లేకుండా ప్రాజెక్టు పరిధిలో ఉన్న చెరువులు ఇందిరేశ్వరం, వడ్లరామాపురం, కొట్టాలచెరువు, కురుకుంద, కొత్తపల్లి మండలంలోని పాలెం చెరువు, గువ్వలకుంట్ల, జి.వీరాపురం, బావాపురం, నందికుంట గ్రామాల చెరువులకు సాగునీరు విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ మురళికృష్ణ, డీసిలు, వరదరాజస్వామి ప్రాజెక్టు సిబ్బంది, ఆత్మకూరు, కొత్తపల్లి మండలాల రైతులు పాల్గోన్నారు.

# క్రీడాకారుల ప్రతిభను తీర్చిదిద్దడమే ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడి లక్ష్యం

**: ఆత్మకూరు స్పోర్ట్స్‌క్లబ్ గౌరవ అధ్యక్షులు రేడియం నూర్**

**ఆత్మకూరు, ఆగష్టు09, ప్రభాతవార్త :**




రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆగష్టు 29న జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన జిల్లా ఖోఖో సెలెక్షన్స్‌లో ఆత్మకూరు కేవికే స్టేడియం తరపున 12మంది బాలికలు, 12మంది అబ్బాయిలు ఎంపికైయ్యారని ఆత్మకూరు స్పోర్ట్స్‌క్లబ్ గౌరవ అధ్యక్షులు రేడియం నూర్ అన్నారు. శనివారం పట్టణంలోని ఎన్‌టిఆర్ కేవికే స్టేడియంలో ఎంపికైన బాలబాలికలను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విదంగా ఆత్మకూరు కేవికే స్టేడియంలో 8 రకాల క్రీడలో శిక్షణ ఇవ్వడం గొప్ప విషయమని క్రీడాకారులకు అని విదాలుగా సహకరిస్తున్న శ్రీశైలం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. క్రీడాకారులకు ఏ అవసరం వచ్చిన ముందుండి సహకరిస్తానని తెలిపారు. క్రీడాకారులకు అన్ని విదాలుగా అందుబాటులో ఉంటూ వారికి శిక్షణ ఇస్తున్న ఆత్మకూరు స్పోర్ట్స్‌క్లబ్ గౌరవ అధ్యక్షులుగా ఉండడం గౌరవ కారణమన్నారు. ఆత్మకూరు స్పోర్ట్స్‌క్లబ్ ఛైర్మన్ పస్పిల్ మున్నా మాట్లాడుతూ ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో ఈ సంవత్సరం స్టేడియం అన్ని క్రీడలో జాతీయ స్థాయిలో రాణించే విదంగా క్రీడాకారులకు శిక్షణ ఇస్తామని తెలిపారు. ఈనెల 16వతేది తిరుపతిలో జరిగే జోన్ 4 ఖోఖో ఎంపికలకు పాల్గ్గొంటారని తెలిపారు. అనంతరం క్రీడాకారులందరు ఆత్మకూరు స్పోర్ట్స్‌క్లబ్ గౌరవ అధ్యక్షులు రేడియం నూర్ కి సన్మానం చేశారు. ఖోఖో శిక్షకులు మహెబుబ్, తైక్వాండో శిక్షకులు ఖాజా హుసేన్, సాధిక్, పాన్ మహ్మద్, క్రీడాకారులు, పాల్గోన్నారు.

# ఘనంగా క్షేత్రగుడి ఆంజనేయస్వామి రథోత్సవం

**– ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు**
**– భక్తుల జయజయ ధ్వనుల మధ్య ముందుకు కదిలిన స్వామివారి రథ చక్రాలు**



**హాలహర్వి, ఆగస్టు09, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన హాలహర్వి సమీపంలో వెలిసిన శ్రీ క్షేత్రగుడి ఆంజనేయస్వామి వారి రథోత్సవ ఉత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. ఉత్సవాల సందర్భంగా స్వామివారికి ఆకుపూజలు, పంచామృతాభిషేకం, గణపతి తదితర విశేష పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి మంగళహారతులు, కోలాట, పల్లకిసేవ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం బిందెసేవను ఊరేగింపు నిర్వహించారు. ఉత్సవమూర్తులను పల్లకిలో ఊరేగించి రథంపై ప్రతిష్టించారు. భక్తుల జయజయ ధ్వనులతో రథ చక్రాలు ముందుకు కదిలాయి. రథాన్ని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి తిరిగి రథాన్ని యధా స్థానానికి లాగారు. రథోత్సవ ఉత్సవాలు తిలకించేందుకు ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్వామివారికి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల కోసం ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హాలహర్వి ఎస్ఐ మారుతి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# శ్రీకృష్ణ జయంతి ఆహ్వాన పత్రికలను విడుదల చేసిన ఎస్సై



**తుగ్గలి, ఆగష్టు 9, ప్రభాతవార్త :** ఈ నెల 16న త్రైత సిద్ధాంతం ప్రభోద సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరుగు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల ఆహ్వాన పత్రికలను జొన్నగిరి ఎస్సై సి.మల్లికార్జున శనివారం ఆవిష్కరణ చేశారు. జొన్నగిరిలోని దేశాయ్ తండా వద్ద శ్రీకృష్ణ విగ్రహం కొలువు ఉంటుందని,16 జరుగు ఊరేగింపుకు సంభంధించి అనుమతి కోరుతు ఎస్సైని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జొన్నగిరి కమిటీ అధ్యక్షుడు సభ్యులు కె.ఆశోక్‌కుమార్, మీసాల సురేష్, ఎస్.చంద్ర, నబిసాహెబ్, ఇందుమూరి రామకృష్ణ పాల్గొన్నారు.

# పరిమితికి మించి ఎక్కవ మంది ఎక్కించరాదు..



**కోవెలకుంట్ల, ఆగష్టు 9, ప్రభాతవార్త :**
అటోడ్రైవర్లు పరిమితికి మించి అటోలో జనాని ఎక్కించవద్దని యస్ఐ మల్లికార్జునరెడ్డి సూచించారు. శనివారము స్థానిక అటో స్టాండువద్ద అటో డ్రైవర్లకు సలహాలు సూచనలను యస్ఐఅందించారు. ఈసందర్బముగాయస్ఐ మాట్లాడుతూ జిల్లా యస్పి అదిరాజ్‌సింగ్‌రాణా, డియస్పి ప్రమోద్, సిఐ హనుమంతు నాయక్‌అదేశాల మేరకు కోవెలకుంట్ల పట్టణంలోనిఅటో డ్రైవర్లకు సలహాలు సూచనలు ఇవ్వడము జరిగిందని అయన చెప్పారు. ముఖ్యంగా డ్రైవర్లు ప్రతి ఒక్కరికితో మర్యాదపూర్వకముగా మెలగాలని, మహిళలు,చిన్న పిల్లల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పరిమతికి మించి ప్రజలను ఎక్కువ సంఖ్యంలో ఎక్కించరాదని చెప్పారు.ఎక్కవ మందినిఎక్కిస్తే ప్రమాదాలను జరుగుతాయని చెప్పారు. అలాగేఅటోకు సంబందించి అన్ని రికార్డులు కలిగి ఉండాలని చెప్పారు. ముఖ్యంగి ఇన్సురెన్సే అర్‌సి, కలిగి ఉండాలని అలాగే అటో నడిపే ప్రతి వ్యక్తి లౌసన్సు కలిగి ఉండాలని చెప్పారు.

# ముగిసిన కేసులలో సీజ్ అయిన వాహానాల వేలం



**నందికొట్కూరు, ఆగష్టు 9, ప్రభాతవార్త :**
స్తానిక ఎక్సైజ్ శాఖ పోలీసు స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో సీజ్ కాబడిన 8వాహానాలకు సంభంధించి వేలం నిర్వహించగా జిఎస్టీతో కలిపి మొత్తం రూ.2,16,989 వసూలు అయినట్లుగా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్‌శాఖ సి.ఐ.రామాంజనేయులు తెలిపారు. శనివారం స్తానిక స్టేషన్ ఆవరణంలో ఉమ్మడి జిల్లాల ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.రాముడు ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు వేలం నిర్వహించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ.1,30,500లు కాగా వేలంలో పాటదారులు జిఎస్టీ.రూ.38,898 వెరసి మొత్తం.2.54.989 లకు పాటదారులు దక్కించుకున్నారని సి.ఐ.తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సి.ఐ.మోహన్, ఎస్సైజఫ్రుల్లా, మరియు సిబ్బంది పాల్గొన్నారు..

# ఘనంగా రాఖీ వేడుకలు



**చాగలమర్రి, ఆగష్టు 9, ప్రభాతవార్త ః**
మండల వ్యాప్తంగా రక్షాబంధన్ వేడుకలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. అక్కాచెల్లెలు తమ సోదరులకు రాఖీలు కట్టీ శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ కొనుగోలుకు వచ్చిన మహిళలతో విక్రయ కేంద్రాల వద్ద సందడి నెలకొంది. ఈమేరకు రాఖీ కట్టిన సోదరిమణులకు వారి వారి కానుకలు అందించారు. అలాగే చాగలమర్రి పట్టణంలోని భారతీ విద్యామందీర్ పాఠశాల రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని పండుగ వేడుకలు పాఠశాల ఉపాధ్యక్షులు మేడా ప్రభాకర్, ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా విద్యార్థులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర ్భంగా అన్నచెల్లెల అనుబంధ ప్రాముఖ్యతపై విద్యార్థినిలకు ఉపాధ్యాయులు వివరించారు.

# సి.ఐ.ని మర్యాద పూర్వకంగా కలిసిన వైసిపి నాయకులు



**ఆస్పరి,ఆగష్టు 9, ప్రభాతవార్త :**
ఇటీవలే నూతన సి.ఐ.గా పదవి భాధ్యతలు చేపట్టిన ఏ.గంగాధర్‌ను వైయస్సార్సీపి నాయకులు సి.ఐ.నిమర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతు మండలంలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అరికట్టాలని వారు కోరారు.. ఈ కార్యక్రమంలో వైసిపి ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి గుడిసె మహానంది, యూత్ విభాగం జిల్లా కార్యదర్శిమసాల ప్రకాష్, ఎంపిటీసి తేవుల ప్రకాష్, సొసైటి మాజీ చైర్మన్ దుమ్మా నరసింహ్మలు, పూల శివయ్యస్వామి, మహానంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కార్యవర్గ సభ్యులను సన్మానించిన కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ



**ఆదోని, ఆగష్టు 9, ప్రభాతవార్త :**
ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని భారతీయ జనతా పార్టీ సౌత్ జోన్ మండలము నుండి భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమితులైన భీమలింగప్ప (భీమా ఆర్ట్స్) మరియు పూల రఘు ఇరువురికి అమరావతి నగర్ 35వ వార్డు కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ సన్మానించారు.ఈ సందర్భంగా లలితమ్మ మాట్లాడుతూ సౌత్ జోన్ నుండి భీమన్న కి, రఘు అన్నకి జిల్లా కార్యవర్గములో స్థానం కల్పించిన మా ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే జిల్లా అధ్యక్షులు రామకృష్ణ పరమహంసకి కూడా ధన్యవాదములు తెలిపారు.నూతనముగా కార్యవర్గములో స్థానము పొందిన మీరు ఇరువురు కూడా భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి నిరంతరం పనిచేసి ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు.మీతోపాటు నడుస్తూ ఆదోని నియోజకవర్గములో పార్టీ అభివృద్ధికి కష్టపడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల విజయానికిక అందరము కలిసి పనిచేసి ఎమ్మెల్యే పార్థన్నకు కానుకగా ఇద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సౌత్ బిజెపి అధ్యక్షులు మహబూబ్ భాషా, శ్రీనివాసులు, రమేష్, ప్రదీప్, రాజేష్ మొదలైన వారు పాల్గొన్నారు.

# వైభవంగా పల్లకీ ఉత్సవం

**చాగలమర్రి, ఆగష్టు 9, ప్రభాతవార్త ః**



మండలంలోని మూదురాళ్ళపల్లెలో వెలసిన శ్రీదేవిభూదేవి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో పల్లకీ ఉత్సవం శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రవణ నక్షత్ర సందర్భంగా ఆలయంలో గ్రామస్థులు వివిధ గ్రామాలకుచెందిన భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొనిప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు ఉభయ దాతలు పులి చిన్నఓబుల్‌రెడ్డి, ప్రభావతి, చిన్న కొండారెడ్డి, శ్రీకీర్తి, నరసింహారెడ్డి, మౌనిక దంపతులచే శ్రీదేవిభూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవం అత్యంత కమనీయంగా నిర్వహించి పల్లకీ ఉత్సవం నిర్వహించారు. అక్కడికి వచ్చిన భక్తులందరికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పులి పెద్ద ఒబుల్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, గోపీనాథ్‌రెడ్డి, సాయిసుఖేష్‌రెడ్డి, నరసింహారెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, గ్రామస్థులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మైపర్‌లో జాబ్ మేళా

**కర్నూలు విద్య, ఆగష్టు 9, ప్రభాతవార్త ః**
కర్నూలు నగరంలోని ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాల యందు ఆదివారం 10వ తేదిన మైపర్ కళాశాల యందు అరబిందో ఫార్మ కంపెనీ వారిచే జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుంది. ఇందులో పాల్గొనడానికి ఎం ఫార్మసీ, బి ఫార్మసీ, బిఎస్సీ, డిప్లొమో పూర్తి అయిన విద్యార్థులు అర్హులని ఈసదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మైపర్ ఫార్మసీ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ తెలిపారు.




# ఏటి నీటితో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు

**ఆస్పరి, ఆగష్టు 9, ప్రభాతవార్త :**



ప్రతి ఏడాది శ్రావణమాసంలో మూడవ శనివారం తుంగభద్ర ఏటి నీటిని తెచ్చి ఆలయాలలోని గ్రామ దేవతలకు స్వామివార్లకు అభిషేకాలు నిర్వహించారు. వరుణదేవుడు కకరుణించాలని మండల పరిధిలోని తంగరడోణ,బినిగేరి,తొగలగల్లు,ములుగుందం గ్రామాల నుండి ఏటి నీటి కోసం మంత్రాలయం దగ్గర తుంగభద్ర నదికి గోవిందా..గోవిందా అంటూ పాదయాత్రతో వెళ్ళి మంత్రాలయం రాఘవేంద్రస్వామి తుంగభద్ర నదిలో ప్రత్యేక పూజలు నిర్వహించి జలాలను తీసుకువచ్చి గ్రామాలలో ఉండే దేవతలకు పూజలు నిర్వహించి వర్షాలు కురువాలని వేడుకుంటారు.అలాగే ఉదయం మండల పరిధిలోని తంగరడోణ గ్రామంలో బొడ్రాయి చింతలముని నల్లారెడ్డి, మారెమ్మ, పెద్దమ్మ అవ్వ దేవాలయాలకు 101 బిందె నీళ్ళు పోసి సాయంత్రం నది జలాలకు వెళ్ళిన భక్తులు రావడంతో వారిని మేళాతాళాలతో ఊరేగింపు నిర్వహించి నది జలాలలతో నీటితో ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టగొడుగులుగా పుట్టుకొస్తున్న మెడికల్ షాపులు



**పత్తికొండ, ఆగష్టు 9, ప్రభాతవార్త :**
పట్టణంలో పుట్టుగొడుగుల్లా మెడికల్ (ఏజెన్సీ)షాపులు పుట్టుకొస్తున్న పర్యవేక్షించాల్సిన అధికారులు కనుచూపు మేరలో కూడా కనిపించడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అంతేకాక లైసెన్సీలు షాపులు అనేకం, వీటి నిర్వాహకులు ఆర్.ఎం.పి.డాక్టర్లను ప్రోత్సాహిస్తూ ఎలాంటి ప్రిస్క్రిప్షన్ లేకుండానే మాత్రలు అమ్ముతు ప్రజల రక్తాన్ని పీల్చుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణంలో దాదాపు 33 మెడికల్ షాపులు ఉన్నప్పటికి మెడికల్ షాపుల యజమానులు, ఎజెన్సీలు సిండికెట్‌గా ఏర్పడి దోచుకుంటున్నారని, ఇంత జరుగుతున్న పర్యవేక్షించాల్సిన డ్రగ్ ఇనె్స్పక్టర్ ఎక్కడ ఉన్నాడో ఎవరికి తెలియని పరిస్థితి. అర్హత లేకుండానే అద్దె లైసెన్స్‌లు, అనుమతులు లేని ఏజెన్సీలు పట్టణంలో విచ్చలవిడిగా నడుపుతున్న ఇప్పటికైన సంభంధిత జిల్లా ఉన్నతాధికారులు స్పంధించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# దళితుల, పై వైస్సార్సీపీ నాయకులు దాడులను అరరికట్టాలి

**: సమతా సైనికదల్ రంగయ్య డిమాండ్**




**ఎమ్మిగనూరు రూరల్, ఆగష్టు 09, ప్రభాతవార్త :**
దళితుల పై వైస్సార్సీపీ నాయకులు దాడులను అరరికట్టాలని సమతా సైనికదల్ రంగయ్య డిమాండ్ చేశాడు.శనివారం ఈ సందర్బంగా ఎమ్మిగనూరు పట్టణం లో సమతా సైనిక దళ్ కార్యాలయం లో రంగయ్య విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ సాక్షతూ శ్రీ వెంకటేశ్వర స్వామి సాక్షి గా భూమన కరుణాకర్ రెడ్డి అనుచరులు దళితు ల పై నా దాడులను చేయడం సిగ్గు చేటుని ఇంకా వైస్సార్సీపీ అధికారం లో ఉన్నదని భ్రమలో ఉన్నారని అనుకున్నారా, తెదేపా ఇలాంటి దాడులని సహించిభోదని తస్మాత్ జాగ్రత్త అని రంగయ్య వైసీపీ గుండాలను హచ్చిరించారు. గతములో దళిత బిడ్డను డోరు డెలివరి, డాక్టర్ సుధాకర్ పై దాడి, నిన్నాగాక మొన్న పరామర్శించటం అంటూ దళిత బిడ్డను కారు టైరు కింద వేసి తొక్కి చంపేస్తా దిక్కు లేదు కాబట్టి రాష్ట్రము సూపర్ సిక్స్ పథకాలు, వర్షాలతో సుభిక్ష గా ఉన్నదని మీరు ఓర్వలేక కూటమి ప్రభుత్వం పై బురద జల్లే ప్రయత్నం,దళితులు మీద దాడులు మానుకోవాలని లేదంటే రాబోయే ఎన్నికలలో సింగల్ డిజిట్ కూడా రాదని హెచ్చిరించారు. ఈ కార్యక్రమం లో సమతా సైనిక దళ్ నాయకులు పరమేష్,రాముడు, నాగప్ప రాజోలుప్ప, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్‌మీటర్లకు సామాన్యులకు భారం

**ఆళ్లగడ్డ, ఆగష్టు 9, ప్రభాతవార్త ః**




కూటమి ప్రభుత్వం సామాన్యులకు భారంగా నడ్డివిరిచేందుకు స్మార్ట్ మీటర్లకు అనుమతి ఇస్తో ్తందని ఆళ్లగడ్డ జేఏసీ నాయకులు బాషా పేర్కొన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలోని జేఏసీ కార్యాలయంలో ప్రజా సంఘాలు, కుల సంఘాలు హక్కుల పోరాట సంఘాల నేతలతో సా ్మర్ట్‌మీటర్లపై చర్చ సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో అధాని అంబానీ కుటుంబాలకే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సేవలు చేస్తున్నాయి తప్ప సామాన్యుల గోడు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. స్మార్ట్‌మీటర్ల వాడుకతో విద్యుత్ బిల్లులు కట్టలేని పరిస్థితుల్లో సామాన్యులున్నారని స్మార్ట్‌మీటర్లు ఉపసంహారించుకోకపోతే రానున్నరోజుల్లో సామాన్యులు బ్రతకలేని పరిస్థితి ఏర ్పడుతుందని అందోళన వ ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధాని అంబానిల సేవలే కాక సామాన్యుల ఆర్థికస్థితిగతులపై కూడ దృష్టిసారించి స్మార్ట్ మీటర్లను రద్దుచేయాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా జాయింట్ సెక్రెటరీ నాయకులు శ్రీనివాసులు, లాయర్ గౌస్, హ్యూమెన్‌రైట్స్ పెద్దన్న, ఓబన్న, లాయర్ వలి, నూర్ బాష సంఘం నాయకులు దుదేకుల దస్తగిరి, జేఏసీ బైజన్, నూర్ బాష తదితరులు పాల్గొన్నారు.

# నల్లమలలో ఎన్‌క్లోజర్‌లో చుక్కల దుప్పులపై.. అడవి కుక్కల దాడి..!?

- : వారం రోజులోనే మృతి చెందిన దుప్పిపిల్లలు
- : అడవిలో సిబ్బంది కొరత ఉండడంతోనే ఈ సంఘటన
- : పెద్దపులులు, చిరుత పులులు తిరిగే ప్రదేశంలో ఎన్‌క్లోజర్
- : మొదటి విడత దుప్పులని ఆ రేంజ్‌లోనే వదిలివేశారు
- : రెండోవిడత దుప్పులను నంద్యాల అటవీ డివిజన్ పరిధిలో వదిలిన్నట్లు సమాచారం
- : మృతి చెందిన దుప్పులకు పోస్టుమార్టం నిర్వహించిన అటవీశాఖ అధికారులు



**నల్లమల అటవీ ప్రాంతంలో పర్యటకులకు అడవిలో ఉండే కొన్ని జంతువులను చూపించాలనే లక్ష్యంతో అటవీశాఖ అధికారులు ఇది వరకే ప్రణాళికలు సిద్ధం చేసుకున్న విషయం అందరికి తెలిసిందే. అయితే ఏకో టూరిజం పరిధిలో ఉన్న అడవిలో సపారి వాహనాలో వెళ్లే పర్యటకులకు ఉదయం దుప్పులు, పులులు, ఎలుగుబంట్లు, నెమలతో పాటు జింకలు, తదితర వన్యమృగాలు కనిపిస్తునే ఉంటాయి. నల్లమల అటవీ ప్రాంతంలోని ఆత్మకూరు వన్యప్రాని అటవీ డివిజన్ పరిధిలో ఆ రేంజ్‌లో ఎన్‌క్లోజర్ ప్రదేశాన్ని ఎంపిక చేసి గత వారం రోజుల క్రితం రాయలసీమలోని పుటపర్తి జిల్లా నుంచి మొదటి విడతలో దాదాపుగా కొన్ని చుక్కల దుప్పి పిల్లలను తీసుకోని వచ్చి వదిలారు. అయితే వీటిని సంరక్షణ చేసేందుకు ప్రతి బేస్ క్యాంపు నుంచి ఒకోక్క ప్రొటెక్షన్ వాచ్చర్ వచ్చి నలుగురు కలసి అక్కడ విధులు నిర్వహించాలని అటవీశాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసిన్నట్లు సమాచారం. గత రాత్రి చుట్టు కంచె ఉన్న ఎన్‌క్లోజర్ లోకి అడవి కుక్కలు చొరబడి దాదాపు కొన్ని దుప్పులను చంపిన్నట్లు విశ్వశనీయమైన సమాచారం.**

**ఆత్మకూరు, ఆగస్టు09, ప్రభాతవార్త:**
మొదటి విడతలోనే అటవీశాఖ అధికారులు విఫలమైయారని పలువురు వన్యప్రాని ప్రేమికులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెండో విడతలో తీసుకవచ్చిన దుప్పులను నంద్యాల అటవీ డివిజన్ పరిధిలోని చెలిమె రేంజ్‌లో వీటిని వదిలిన్నట్లు సమాచారం. ఏదిఏమైన్నప్పటికి పెద్దపులుల అభయారణ్యంలో చిరుతపులులతో పాటు అడవి కుక్కలను అధికంగా ఉండే ప్రదేశంలో ఎన్‌క్లోజర్‌ను ఏర్పాటు చేయడ వలన ఈ సంఘటన జరగడం విశేషంగా మారింది. అటవీశాఖ అధికారులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకోని మృతి చెందిన దుప్పులకు పోస్టుమార్టం నిర్వహించి కనన్నం చేసిన్నట్లు విశ్వసనీయమైన సమాచారం.

# అరుదైన రెండు శస్త్రచికిత్సలు విజయవంతం



**కర్నూల్ హాస్పిటల్ ఆగస్టు 9 ప్రభాతవార్త :**
కర్నూలు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి జి జి హెచ్ లో , శస్త్రచికిత్స రెండవ విభాగం లో ఇటీవల రెండు అరుదైన శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించారు. మొదటి కేసు – బేతంచర్లకు చెందిన సుమలత (25), గత 4 సంవత్సరాలుగా తరచూ రక్త వాంతులు, అధిక మాసిక రక్తస్రావం, ప్యాన్సైటోపెనియా కారణంగా పునరావృత రక్త మార్పిడి తీసుకుంటూ వచ్చారు. గతంలో ఈవిఎల్ బ్యాండింగ్ చేయించుకున్న ఈమెకు 15 న ఆసుపత్రిలో చేర్పించారు. 24న స్ప్లినెక్టమీ అనంతరం స్ప్లినోరెనల్ షంట్ శస్త్రచికిత్స చేశారు. శస్త్రచికిత్స సమయంలో ప్లీహ (స్ప్లిన్) పరిమాణం 20 15 సెం.మీ., బరువు సుమారు 1.5 కిలోలుగా నమోదైంది. చేర్పు సమయంలో ఆమె ప్లేట్‌లెట్ సంఖ్య కేవలం 46,000 ఉండగా, శస్త్రచికిత్స అనంతరం అది 5 లక్షలకు పెరిగింది. ఆపరేషన్ తరువాత ఎలాంటి సమస్యలు రాకుండా 09న డిశ్చార్జ్ చేశారు. రెండవ కేసు –గోనెగండ్ల కు చెందిన రంగస్వామి (53), మద్యపానం అలవాటు కలవారు, తరచూ కడుపునొప్పితో బాధ పడుతూ, క్రానిక్ కేల్సిఫిక్ పాంక్రియాటైటిస్‌గా నిర్ధారణ అయింది. ఈయనను 26/6 న ఆసుపత్రిలో చేర్పించారు. 2906 న లాటరల్ ప్యాంక్రియాటికోజెజునోస్టమీ చేశారు. శస్త్రచికిత్స లో పాంక్రియాస్‌లో సుమారు 10 రాళ్లు, అతిపెద్దది 3 2 సెంటీమీటర్ల పరిమాణంలో ఉండటం వంటి అరుదైన అంశం గుర్తించారు. 05072025 న శస్త్రచికిత్స అనంతర సమస్యలు లేకుండా డిశ్చార్జ్ అయ్యారు ఈ శస్త్రచికిత్సలను ప్రొఫెసర్ డాక్టర్ రామకృష్ణ నాయిక్ నిర్వహించారు. వీరికి తోడుగా ప్రొఫెసర్ డాక్టర్ జయరాం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సబీరా అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రణీత్, డాక్టర్ ప్రశాంతి మరియు పీజీలు కూడా శస్త్రచికిత్స బృందంలో భాగమయ్యారు. అనస్థీషియా బృందంలో ప్రొఫెసర్ మరియు హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ డాక్టర్ విశాల ప్రొఫెసర్ డాక్టర్ సుధీర్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అరుణలత అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సంజీవ్ కుమార్ ఉన్నారు. ఈ సందర్భంగా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కర్నూల్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మరియు సర్జరీ విభాగం అధిపతి డాక్టర్ పి. హరిచరణ్ శస్త్రచికిత్స బృందాన్ని అభినందించారు.

## చౌడేశ్వరీ దేవి జ్యోతి సంబరాలు.. శరీరం పులకరింపు..!

– గగ్గుర్పొడిచే విన్యాసాలు.. ముఖానికి కత్తులు, సూదులు..




**కోసిగి, ఆగస్టు 9, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన కోసిగిలోని సిద్దప్ప పాలెం, కడపాలెం నందు ఉన్న శ్రీ చౌడేశ్వరీ దేవి జ్యోతి ఉత్సవాలు శనివారం అత్యంత వైభవంగా ముగిసాయి..తొగట వీర క్షత్రియ కులబాంధవ్యుల ఆధ్వర్యంలో తెల్లవారుజాము 4 గంటల నుండే జ్యోతి ప్రజ్వాలనతో ఉత్సవాలు ప్రారంభించారు. అనంతరం గ్రామ పుర వీదుల గుండా ఈ జ్యోతి ఉత్సవాలను ఊరేగించి దేవాలయం చేరుకుని భక్తులు నైవేధ్యం సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు, యువకులు చేసిన విన్యాసాలు గగ్గుర్పొడిచాయి..మహిళలు తమ ముఖాలకు, చెంపలకు సూదులు గ్రుచ్చుకుని ఊరేగింపులో విన్యాసాలు ప్రదర్శించారు. అలాగే యువకులు సైతం కోబళే..కోబళే..అంటూ నినాదాలు చేసుకుంటూ కత్తులను, పొడవాటి కడ్డీలను గొంతుకు, మెడకు, తలకు గ్రుచ్చుకుని తమ భక్తి పారవస్యాన్ని చాటుకున్నారు. అంతేకాక ఒకరిపై ఒకరిని మోసుకుంటు విన్యాసాలు ప్రదర్శించారు. సాయంత్రం దేవాలయంలో అమ్మవారికి భక్తితో భజనలు చేసి తమ భక్తిని చాటుకున్నారు..

## పగ్గాలు లేకుండా 16 ఎకరాలు దున్నిన రైతు..!



**నందికొట్కూరు, ఆగష్టు 9, ప్రభాతవార్త:**
పట్టణంలోని రఘుగౌడ్ అనే రైతు 16 ఎకరాల పొలంలో తన ఎద్దులకు ఎలాంటి మూడు పగ్గాలు లేకుండా మెట్టు కొట్టి శభాష్ అనిపించుకున్నాడు. శనివారం తర్తూరు పొలిమేరలో ఉన్న పొలంలో ఉదయం 6.30 గంటల నుండి 3.30 గంటలలోనే పగ్గాలు లేకుండా మెట్టుకొట్టాడు. ఇంత వరకు నందికొట్కూరు పగ్గాలు లేకుండా 16 ఎకరాలు మెట్టు కొట్టడం ఇదే ప్రదమని రైతులు రఘుగౌడును అభినంధించారు.

## వరదలకు కొట్టుకుపోయిన త్రాగునీటి పైపులైన్

– కన్నెత్తి కూడా చూడని అర్‌ఢబ్ల్యూఎస్ అధికారులు



**తుగ్గలి, ఆగష్టు 9, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని రోల్లపాడు తండాలోని గిరిజనులకు మంచి నీరు సరఫరా చేసే పైపులైన్ వర్షపు నీటికి కొట్టుకు పోవడంతో రోల్లపాడు తాండాలో తీవ్రమైన మంచినీటి సమస్య ఏర్పడిన సంభంధిత ఆర్‌ఢబ్ల్యూఎస్ అది .కారులు కన్నెత్తి కూడా చూడడంలేదని గిరిజనులు వాపోతున్నారు. శనివారం తెల్లవారుజామున కురిసినన భారీ వర్షానికి రోల్లపాడు తండాకు మంచినీరు సరఫరా చేసే బోరు నుండి పైపులైన్ నీటి ఉదృతికి కొట్టుకు పోయింది. నీటి సమస్య ఏర్పడడంతో ఈ విషయాన్ని గిరిజనులు అధికారుల దృష్టికి తీసుకొని పోయిన పట్టిఉకోవడం లేదని వారు వాపోయారు. నిర్లక్ష్యం వహించిన సంభంధిత అధికారులపై జిల్లా కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకొని నీటి సమస్యను పరిష్కారించాలని గిరిజనులు డిమాండ్ చేశారు. ప్రభాతవార్త ఈ సమస్యపై డిఈఈ ని వివరణ కోరేందుకు ఫోన్ చేయగా ఆయన ఫోన్‌కు స్పంధించలేదు.

## కో ఆపరేటివ్ సొసైటి చైర్మన్ గా ఎర్రం ప్రతాప్‌రెడ్డి



**రుద్రవరం, ఆగష్టు 9, ప్రభాతవార్త:**
మండలంలోని పెద్ద కంబలూరు గ్రామంలోని కో ఆపరేటివ్ సొసైటి చైర్మన్‌గా నూతనంగా నియమితులయిన ఎ ర్రం ప్రతాప్‌రెడ్డి. ఈసందర్భంగా శనివారం ఆయన కో అపరేటివ్ సొసైటి చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయినందుకు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏకగ్రీవంగా కో ఆపరేటివ్ సొసైటి చైర్మన్‌గా ఎన్నికయిందున రైతులకు పార్టీలకతీతంగా పనులు చేస్తానన్నారు. ఈసందర్భంగా గ్రామ ప్రజలు, అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# యూరియా కొరత తీర్చండి

- వ్యవసాయ అధికారులను కోరిన వైఎస్సార్సీపీ రాష్ట కార్యదర్శి తెర్నెకల్ సురేందర్‌రెడ్డి
- రైతులకు సకాలంలో యూరియాను అందించి ఆదుకోండి
- హొళగుంద, హాలహర్వి మండలాల్లో తీవ్రంగా యూరియా కొరత
- వైఎస్సార్సీపీ రాష్ట కార్యదర్శి తెర్నెకల్ సురేందర్‌రెడ్డి



**ఆలూరు, ఆగస్టు09, ప్రభాతవార్త;**
జిల్లాలో మారుమూల ప్రాంతమైన ఆలూరు నియోజకవర్గంలో రైతులకు ఎంతగానో అవసరమైన యూరియా కొరత అధికంగా ఉందని, రైతు సేవా కేంద్రాల్లో రైతులకు అవసరమైన మేర యూరియా లభించడం లేదని వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి తెర్నెకల్ సురేందర్‌రెడ్డి అన్నారు. రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని సంబంధిత వ్యవసాయ అధికారులను ఆయన కోరారు. ఈ మేరకు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలోని హొళగుంద, హాలహర్వి తదితర మండలాల్లో ప్రస్తుతం రైతులు వరి పంట సాగు చేస్తున్నారని, వరి సాగు చేసిన రైతులకు అధిక మోతాదులో యూరియా ఆవశ్యకత ఉంటుందన్నారు. కానీ రైతుల అవసరానికి సరిపడా యూరియా అందడం లేదన్నారు. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత వ్యవసాయ అధికారులు స్పందించి రైతులకు పూర్తిస్థాయి యూరియాను అందించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## సర్వసభ్యసమావేశం మండలాభివృద్ధికా.. కాలక్షేపానికా : ఉపాధ్యక్షులు నసురుద్దీన్




– వెలుగోడు సీహెచ్‌సీ పనితీరుపై అగ్రహం

– కోరం కోసం ఎదురుచూపులు..చివరికి కొనసాగించారు

**వెలుగోడు, అగష్టు09, ప్రభాతవార్త**
మండలంలోని అయా శాఖల యందు కొనసాగుతున్న అభివృద్ధి పనులు, సమస్యల పరిష్కారికే మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సమావేశానికి మండల స్థాయి అధికారులు రాకపోతే సమావేశం అనే మండలాభివృద్ధి కోసమా లేక కాలక్షేపానికా నిర్వహిస్తున్నదని అధికారులపై ఉపాధ్యక్షులు అగ్రహం వ్యక్తం చేశారు. శనివారం వెలుగోడు సర్వసభ్య సమావేశంలో ఉపాధ్యక్షులు నసురద్దీన్ అధ్యక్షతన ఎంపీడీఓ సమావేశ భవనంలో నిర్వహించారు. సమావేశం 12 గంటలు గడిచిన కోరం లేక పోవడం సమావేశం వాయిదా వేయాలనే సమయానికి సభ్యులు రావడంతో సమావేశం ప్రారంభించారు. సమావేశానికి మండల స్థాయి అధికారులు హాజరుకాకుండా వారి కిందిస్థాయి అధికారులకు పంపడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. గడిచిన సమావేశం తీసుకున్న అంశాలపై ఎంత వరకు పురోగాభివృద్ధి జరిగిందని తెలుసుకోవడానికి అవకాశం ఉండదని, ఇప్పటి సమావేశం సమస్యలపై ఎంత వరకు తెలుస్తుందని వాపోయారు. ఇదే విధంగా మరో సమావేశంలో జరిగితే జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు. పలు శాఖలైన హౌసింగ్, పంచాయితీరాజ్, వ్యవసాయ, ఎన్‌అర్‌జీఎస్, వెలుగు, విద్యుత్తు, రెవెన్యూ శాఖలలో గడిచిన మూడులలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. వెలుగోడు సామాజిక అరోగ్య కేంద్రం వైద్యురాలు సులోచన గైహాజరై అమె స్థానంలో అమూల్య వైద్యురాలు రావడం అమె సమావేశానికి సంబందించిన నివేదిక లేకుండా రావడంతో పాటు అసుపత్రి యందు పనితీరు సరిగ్గా లేదని ఉపాధ్యక్షులు, జెడ్పీ కోఅప్షన్ సభ్యులు ప్రశ్నించారు. అసుపత్రి యందు ల్యాబ్ టెక్నిషియన్ మహిళల పట్ల అసభ్యంగా ప్రవరి ్తంచడంపై ప్రస్తావించి అయన చర్యలు తీసుకున్నారా లేదా అని ప్రశ్నించారు. అలాగే వైద్యులు ఉన్న కూడా స్వీపర్‌తో ప్రథమ చికిత్సలు చేయించిన వార్తలు దినపత్రికలు రావడం సరికాదన్నారు. ఇప్పటికైన వెలుగోడు సామాజిక అరోగ్యకేంద్రంలో పలువురు సిబ్బంది ప్రవర్తన మార్చుకుంటే కలెక్ ్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఇది ఇలా వుండగా మూడు నెలలకు ఒకసారి జరిగే సమావేశానికి మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ అందరు పాల్గొంటే మండలంలోని సమస ్యలపై, అభివృద్ధి చర్చ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మధుసూధన్‌రెడ్డి, తహసీల్దారు శ్రీనివాసగౌడు, ఏఓ నరసింహారెడ్డి, ఈఓఅర్డీ మురారి, అయా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## గతంలో చేసిన అవినీతిపై ఏసీబీ అధికారులకు దొరికిన ఈఓ విజయరాజు..?

- మరిన్ని అవినీతిపై తొందరలో నిజాలు బయటపెడతాం
- విమర్శించిన నాయకులు.. ఈవో విజయరాజు గురించి నిజాలు తెలుసుకోవాలి
- అభివృద్ధిలో కూడా చాలా అవినీతులు
- విచారించాకే బదిలీ చేసిన అధికారులు
- సమావేశంలో మాట్లాడిన టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి అనుచరులు, టీడీపీ నాయకులు

**కౌతాళం, ఆగస్టు09, ప్రభాతవార్త;**
మండలంలోని ఉరుకుంద ఈరన్నస్వామి స్వామి దేవాలయ అభివృద్ధి గతంలో రాజగోపురంలో రాతి కట్టడాలు అన్ని పనులు ఈఓ విజయరాజు రాక మునుపే జరిగిపోయాయని, అభివృద్ధి అనేది మా ప్రభుత్వం వచ్చిన మొదట్లో మా ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి, అప్పటి అధికారి హెచ్.జి.వెంకటేష్ అన్నివిధాలా సహకారం అందించి అభివృద్ధికి నాంది పలికారని టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి అనుచరులు, టీడీపీ నాయకులు పోతులయ్య ఎంపీటీసీ, హుసేని, మల్లయ్య, నరసన్న, అయ్యప్ప, తాయప్ప, ఈరన్న, నరసప్ప, కసులయ్య, నరసయ్య, గిరి, కురువ వీరేష్, మూకన్నా, ఇంగలదహాల్ వీరేష్, బుడ్డా నరసప్ప, చిన్నా, వీరేష్, ఉలిగయ్య తదితరులు తెలిపారు. శనివారం వారు అభివృద్ధికి సహకరించిన వివరాలను వెల్లడిస్తూ మాట్లాడారు. ఈఓ విజయరాజు వచ్చినప్పటి నుంచి కూడా మా టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి అభివృద్ధి చేసేలా సహకారాలు అందిస్తూ వచ్చారన్నారు. దీనిని అవకాశంగా తీసుకుని విజయరాజు అభివృద్ధి అని అనేక అక్రమాలకు పాల్పడ్డారన్నారు. దాతలతో డబ్బులు వసూలు, సిబ్బందికి ప్రమోషన్లు డబ్బులు వసూలు, పూజార్లకు ఉద్యోగాల కోసం దాదాపు రూ.20 లక్షల నుంచి రూ.40 లక్షలు వసూలు చేయడం జరిగిందని ఆరోపించారు. భక్తుల నుంచి వచ్చిన బియ్యం టెండర్లు లేకుండా అమ్మడం, గతంలో టెండర్‌దారుడికి డబ్బులు చెల్లించకుండా ఉండడం, ఇవన్నీ నిజం కాదా అని ప్రశ్నించారు. ఈరన్నస్వామి వద్ద మా గ్రామ నాయకులను బూతులతో తిట్టడం, నాయకులకు, నాయకులకు మధ్యలో గొడవలు పెట్టడం చేశాడన్నారు. కాంట్రాక్టర్లను పెట్టుకుని నాసిరకంగా పనులు చేస్తున్నారని, లోకల్ వారికి పనులు ఇవ్వకుండా లోకల్‌లో దేవాలయానికి కావాల్సిన వస్తువులను కొనకుండా విజయవాడలో కొనడం ఇవన్నీ కూడా అవినీతి కాదా అని ప్రశ్నించారు. రూములలో నాణ్యతలేని మంచాలు, ఇద్దరు కూర్చుంటే మంచమే బెండ్ అవుతుందన్నారు. వీటన్నింటిపై విజిలెన్స్ ఎంక్వైరీ చేస్తే పూర్తి వివరాలు బయటకు వస్తాయన్నారు. దేవాలయంలో మంచి పూజన్నస్వామి చనిపోయినా ఆ స్వామి గురించి మాట్లాడేవారే ఎవరూ లేకపోయారన్నారు. ఆస్వామి కూడా ఎంతో టార్చర్ భరించి ఈవో విజయరాజు బూతు మాటలకు మనస్థాపం చెంది ఈవో మరియు ప్రధాన అర్చుఉలు వీళ్లు పెట్టిన ఇబ్బందుల వల్లే అన్న సమాచారాన్ని పేపర్ మీద తెలియజూస్తూ ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. ఇవన్నీ నిజాలు కాదా అని ప్రశ్నించారు.



## కటారుకొండ సమీప కొండల్లో చిరుత పులి మృతి



**క్రిష్ణగిరి, ఆగస్టు9, ప్రభాతవార్త :**
మండల పరిదిలోని కటారుకొండ సమీప కొండల్లో చిరుత మృతి చెందినది. కొండల్లోకి పశువులను మేపడానికి, గొర్రెలను మేపడానికి వెల్లిన కాపరులు గమనించి గ్రామస్తులకు సమాచారం ఇచ్చారు.వారు వెంటనే ఫారెస్టు అధికారులకు సమాచారం ఇచ్చారు.వారు వెంటనే స్పందించి సంఘటనాస్థలానికి చేరుకొని చిరుతపులి మృతదేహంను పరిశీలించారు.దీనిని పరిశీలించిన అనంతరం ఎలా మరణించినదన్న వివరాలను తెలియజేస్తామన్నారు.

## జిల్లా కలెక్టర్‌కు రాఖీ కట్టిన డివిఎంసి సభ్యురాలు



**కరూ ్నలు విద్య, ఆగష్టు 9, ప్రభాతవార్త:**
కర్నూలు జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషకు జిల్లా జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యురాలు కొద్దిపల్లె మాలతీ రక్షాబంధన్ సందర్భంగా శనివారం రాఖీ కట్టారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లోని సునయన అడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న మాలతీ అనంతరం జిల్లా కలెక్టర్‌కు రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. దీనికి స్పందించిన కలెక్టర్ మాలతీకి ధన్యవాదాలు తెలిపారు. అలాగే పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్‌కు రాఖీ కట్టారు.

## వైద్య సిబ్బంది కి బదులు స్కావెంజర్లు విధులా..?

: వైద్య సిబ్బందిపై మండిపడ్డ వైసిపి బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ నాయుడు వైద్యుల కు ఫిర్యాదు
: ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తాం



**ఆలూరురూరల్ ఆగష్టు 9, ప్రభాతవార్త:**
వైద్య సిబ్బంది చేసే విధులు ఆస్పత్రి లో స్కావెంజర్ లు ఎలా చేస్తారంటూ వైసిపి బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ నాయుడు ప్రశ్నించారు. శనివారం ఆలూరు ప్రభుత్వ ఆస్పత్రిను ఆయన సందర్శించారు.చికిత్స కోసం వచ్చే పేటెంట్లకు స్కావెంజర్లు సెలీన్ బాటిల్స్ ఎక్కించడం,బీపీ చెక్ చేయడం వంటి పనులు చేయడం వైద్యులు రామకృష్ణ కు ఫిర్యాదు చేశారు. ఇలా డైలీ వేజెస్ విధానం లో పని చేసే స్కావెంజర్లు వైద్యం చేయడం వల్ల పేషెంట్లకు ఏదైనా జరిగితే ఎవరూ బాధ్యత వహిస్తారు అని ప్రశ్నించారు.సిబ్బంది కొరత వల్ల ఇలా జరిగి ఉంటుందని ఇక మీదగా అలా జరగకుండా చూస్తామని వైద్యులు వివరణ ఇచ్చారు..ఈ విషయం పై ఆలూరు ఎమ్మెల్యే విరు పాక్షి ద్వారా జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని ఆయన తెలిపారు.

## చోరీ కేసులో నలుగురు ముద్దాయిలు అరెస్టు



**ఆళ్లగడ్డ, ఆగష్టు 9, ప్రభాతవార్త:**
ఆళ్లగడ్డ పట్టణంలోని హుస్సేన్‌రెడ్డి వీధిలో ఈనెల 2వ తేదిన జరిగిన చోరీ కేసులో నలుగురు ముద్దాయిలను అరెస్టుచేసినట్లు పట్టణ సిఐ యుగంధర్ తెలిపారు. శనివారం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బండల వ్యాపారం చేసుకొని జీవిస్తున్న సంజీవరాయుడు అనే వ్యక్తి ఈనెల 2న శనివారం రాత్రి తన ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో పాటు చర్చీలో ప్రార్థనల కోసం వెళ్లిన సమయంలో ముద్దాయిలు ఇంటి తాళాలు పగలగొట్టి రూ.1,27,500ల నగదు, మూడు తులాల బంగారు నగలను చోరీ చేశారన్నారు. ముద్దాయిలు సంతోష్, విజయభాస్కర్, నాగేంద్ర, వరలక్ష్మీలను అరెస్టుచేసి వారి వద్ద నుండి చోరీ సొత్తును స్వాధీనం చేసుకొని ముద్దాయిలను రిమాండ్‌కు పంపినట్లు ఆయన తెలిపారు. చోరీ జరిగిన వారంలోపే కేసును చేధించిన సిఐ యుగంధర్, ఎస్ఐ జయప్ప, కానిస్టేబుల్ రఫీ, అక్బర్, హోంగార్డు శేఖర్‌లను జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, ఆళ్లగడ్డ డిఎస్పీ ప్రమోద్‌లు అభినందించారు.